సాక్షి చిత్తూరు

ఆదివారం । 22 । జనవరి । 2023



చిత్తూరు బులియన్

బంగారం :	
24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.54,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,200
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.70,000
రిటైల్ వెండి గ్రాము	రూ.73

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	31	18
తిరుపతి	31	19
తిరుమల	26	14
గూడూరు	31	20
నగరి	32	19



వైభవంగా తై అమావాస్య పూజలు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో తై అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు.

న్యూస్‌రీల్

4 నుంచి అగ్నివీర్ మెడికల్ అసిస్టెంట్ పరీక్షలు

చిత్తూరు కలెక్టరేట్ : అగ్నిపథ్ పథకంలో భారతీయ వాయుసేనలో అగ్నివీర్ మెడికల్ అసిస్టెంట్ నియామకానికి పరీక్షలు నిర్వహించనున్నట్టు సెట్విన్ సీఈవో మురళీకృష్ణ శనివారం పేర్కొన్నారు. మెడికల్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫిబ్రవరి 4, 5 తేదీల్లో, గ్రూప్ వై/మెడికల్ అసిస్టెంట్ అవివాహిత పురుషులకు ఫిబ్రవరి 7, 8 తేదీల్లో పరీక్షలు ఉంటాయన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్, రాత పరీక్ష, అడాప్టబిలిటీ పరీక్ష-1, అడాప్టబిలిటీ పరీక్ష-2, మెడికల్ అపాయింట్‌మెంట్‌లను నిర్వహిస్తారని తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని తాంబరం ఎయిర్‌ఫోర్సు స్టేషన్‌లో పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. ఇతర వివరాలకు 9345377868 నంబర్‌లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

18 ఏకగ్రీవ పంచాయతీలకు రూ.కోటి విడుదల

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలోని 18 ఏకగ్రీవ పంచాయతీలకు రూ.కోటి నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి తెలిపారు. జిల్లాలో మొత్తం 697 పంచాయతీలుండగా అందులో 358 పంచాయతీలు ఏకగ్రీవంగా ఎంపికయ్యాయని పేర్కొన్నారు. వీటిలో 340 పంచాయతీలకు రూ.23.5 కోట్ల ప్రోత్సాహక నిధులు గతంలోనే విడుదలయ్యాయని తెలిపారు. 18 పంచాయతీలకు సంబంధించి సాంకేతిక కారణాలతో నిధులు జమకాలేదన్నారు. ప్రస్తుతం ఈ పంచాయతీలకు రూ.కోటి నిధులు విడుదలైనట్లు తెలిపారు. ఇందులో 2వేల లోపు జనాభా కలిగిన మాధవరం, ఎగువతడకర, దిగువమాఘం, ఈచనేరి, మైనగుండ్లపల్లె, తొడతర, అగరమంగళం, ఎల్లాపల్లె, 45 కొత్తపల్లె, మద్దిపట్లపల్లె, విజయపురం, తిమ్మోజిపల్లె, మొగిలివెంకటగిరి, అగ్గిచేనుపల్లె, సంతబయలు, టీకేఎంపురం, యనమలమంద గ్రామాలకు ఒక్కో పంచాయతీకి రూ.5 లక్షలు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా 10 వేలకు పైగా జనాభా ఉన్న బంగారుపాళ్యం పంచాయతీకి రూ.15 లక్షలు మంజూరైనట్లు డీపీవో వివరించారు.

నేడు సహకార పెట్రోల్ బంక్ ప్రారంభం

నగరి : రైతులకు సహకారం అందించి వారికి వెన్నుదన్నుగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు వ్యాపార రంగంలోనూ అడుగులేస్తున్నాయి. నగరిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హెచ్‌పీ పీఏసీఎస్ ఫిల్లింగ్ స్టేషన్'ను ఆదివారం రాష్ట్ర పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా ప్రారంభించనున్నారు. ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి, చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి, హెచ్‌పీ పెట్రోల్ రీజినల్ మేనేజర్ ఎన్.భాస్కర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ, నాబార్డు డీడీఎం సునీల్, జిల్లా సహకార సంఘం అధికారి బ్రహ్మానందరెడ్డి, డివిజనల్ సహకార సంఘ అధికారి వనజ, డీసీసీ బ్యాంకు సీఈవో మనోహర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.

'పెద్ద' గుండెకు ఊపిరి



పుంగనూరు పట్టణం, 24వ వార్డుకు చెందిన క్రిష్ణారెడ్డి(62) కొన్నేళ్లుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆస్పత్రుల్లో చూపించగా గుండె మార్పిడి చేయాలని వైద్యులు నిర్ధారించారు. ఆ మేరకు ఆరోగ్య మిత్రను కలిశారు. వారి సలహాల మేరకు బెంగళూరు ఎం.ఎస్ రామయ్య ఆస్పత్రిలో 2021 ఏప్రిల్‌లో రూ.10 లక్షల విలువ చేసే సర్జరీని విజయవంతంగా పూర్తిచేశారు. ఇంటి తిరిగి వచ్చేందుకు అయ్యే ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లించింది. ఆరోగ్యశ్రీ తమ కుటుంబ పెద్దకు ఊపిరి పోసిందని కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆడపడుచు ఆనందం



గుడుపల్లె మండలం, గుత్తార్లపల్లికి చెందిన కృష్ణవేణికి కొంత కాలంగా థైరాయిడ్‌తో బాధపడుతుండేవారు. గొంతు కింద పెద్ద గడ్డ రావడంతో కుప్పంలోని ప్రియా నర్సింగ్ హోంకు వెళ్లి వైద్యులను కలిశారు. ఆపరేషన్ చేయాలని తెలపడంతో ఆమె ఆరోగ్యశ్రీకి దరఖాస్తు చేసుకున్నారు. నెల రోజుల క్రితం అదే నర్సింగ్ హోంలో సురక్షితంగా వెద్యులు ఆపరేషన్ పూర్తిచేశారు. ఆరోగ్యశ్రీలో పైసా ఖర్చు లేకుండా కృష్ణవేణి ఆరోగ్యంగా ఇంటికి చేరడంతో భర్త, పిల్లల ఆనందానికి అవధుల్లేవు. జీవితాంతం సీఎం జగన్‌కు రుణపడి ఉంటామని చెబుతున్నారు.

కృతజ్ఞతాభినందనలు



పలమనేరు మండలం, సముద్రపల్లి సచివాలయ పరిధి, నూనెవారిపల్లి గ్రామానికి చెందిన కుమ్మర కమలమ్మ కిరాణా దుకాణం నడుపుతోంది. గర్భసంచిలో నీటి బుడగల సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తీవ్ర అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. అందుకు సుమారు రూ.లక్ష అవుతుందని వెల్లడించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆమెకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ అనంతరం ఆరోగ్య ఆసరా ద్వారా రూ.3,150 ప్రభుత్వం చెల్లించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా కిరాణా దుకాణం నడుపుకుంటున్నాడు.

ఏమిచ్చి రుణం తీర్చుకునేది



చిట్టమూరు మండలం, తమ్ముగారిపాళెం గ్రామానికి చెందిన చెందేటి శ్రీనివాసులుకు ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. గత ఏడాది ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోగా.. లివర్ క్యాన్సర్ ఉన్నట్టు తేలింది. వైద్య చికిత్సలకు సుమారు రూ.3 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆదుకుంది. ఆపరేషన్ ఉచితంగా చేయించింది. అలాగే జగనన్న ఆసరా ద్వారా చిన్న దుకాణాన్ని నడిపేందుకు రుణం కూడా మంజూరు చేసింది. సీఎం వైఎస్ జగన్‌కు ఏమిచ్చి రుణం తీర్చుకునేదని ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్య హృదయం

ఒకప్పుడు జబ్బు చేస్తే ఆ కుటుంబ సభ్యులు కుంగిపోయేవారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు పడరానిపాట్లు పడేవారు. ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందక.. కార్పొరేట్ ఆస్పత్రుల మెట్లెక్కే స్థోమత లేక దేవుడిమీద భారమేసేవారు. విధిలేని పరిస్థితుల్లో ఉన్న ఇల్లువాకిలి తెగనమ్మేవారు. నగనట్రా తాకట్టుపెట్టేవారు. వడ్డీల మీద అప్పులు చేస్తూ ఆర్థిక ఉచ్చులో చిక్కుకుపోయేవారు. వడ్డీలకు వడ్డీలు కట్టలేక ఊపిరి సలపని స్థితిలో ఉరితాడు ఎంచుకునేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చిన్న జబ్బుచేసినా కార్పొరేట్ వైద్యం అందే స్థాయికి చేరింది. పేదలకు ఎలాంటి దిగులూ లేకుండా శస్త్రచికిత్సల నుంచి మందుల వరకు పూర్తిగా ఉచితంగా అందే పరిస్థితి వచ్చింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పురుడు పోసిన ఆరోగ్యశ్రీ సరికొత్త పుంతలు తొక్కుతోంది. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు గుండె నిబ్బరం కలిగింది. తమకు ఏ జబ్బు వచ్చినా.. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవచ్చునే నమ్మకం వచ్చింది. పసికందు నుంచి ముదసలి ప్రాణాల వరకు తోడుగా నిలబడే ప్రభుత్వం రావడంపై ఆనందం వెల్లివిరుస్తోంది. ధనవంతులు, భూస్వాములు, ఆర్థికంగా స్థిరపడిన వారికే సాధ్యమయ్యే గుండె మార్పిడి వంటి శస్త్రచికిత్సలు సైతం ఆరోగ్యశ్రీలో చేర్చడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. – సాక్షి ప్రతినిధి, తిరుపతి/సాక్షి నెట్‌వర్క్



చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు



ఆరోగ్యశ్రీ ప్రాణం పోసింది



మండల కేంద్రం నింద్రకు చెందిన మేరికి తరచూ తెలియని రోగంతో బాధపడేవారు. 2021 నవంబరులో ప్రభుత్వాస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. ఎంతకూ ఆరోగ్యం కుదుటపడకపోయేసరికి స్థానిక వైద్యులు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారించారు. రూ.5 లక్షల మేర ఖర్చవుతుందని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేసుకునే అవకాశం ఉందని సూచించారు. వెంటనే ఆసుపత్రిలో చేరడంతో 20 సార్లు కీమో థెరపీ ఇచ్చారు. ఆరు నెలల పాటు చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదుటపడింది. ఆరోగ్యశ్రీ పథకమే తనకు ఊపిరి పోసిందని, జగనన్న చేసిన మేలు జీవితాంతం మరువలేనని ఆనందం వ్యక్తం చేస్తోంది.

- తిరుపతిలో మొదటిసారి గుండె మార్పిడి శస్త్రచికిత్సపై హర్షం
- ఆరోగ్యశ్రీలో పూర్తిగా ఉచిత వైద్యంపై ఆనందం
- పేదల ఆరోగ్యానికి భరోసానిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- నాడు తండ్రి, నేడు తనయుడితోనే ప్రాణాలు నిలుస్తున్నాయని సంతోషం
- ఆరోగ్యంతోపాటు, ఆర్థిక భరోసాపై సీఎం జగన్‌కు కృతజ్ఞతాభివందనం



- ఆరోగ్యశ్రీ కార్డుద్వారా 3,255 రకాల వ్యాధులకు చికిత్స
- 2,250 ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్యం
- ఆంధ్రప్రదేశ్‌లో 2,048, తెలంగాణలో 131, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో వైద్యం

టీడీపీ హయాంలో..

ఇంట్లో ఎవరికైనా సుస్తి చేస్తే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాల్సిందే. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో ఉండేవి కావు. మారుమూల పల్లె జనం అయితే పట్టణాలకు పరుగులు పెట్టాల్సి వచ్చేది. పట్టణానికి వెళ్లే లోపు ప్రాణం ఉంటుందన్న నమ్మకం ఉండేది కాదు. ఎలాగోల కార్పొరేట్ ఆస్పత్రికి చేరుకుంటే... పరీక్షలు, మందులు, ఆపరేషన్, బెడ్ చార్జ్.. అంటూ రకరకాల పేర్లతో లక్షల రూపాయలు పిండేసేవారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఆస్తులను సైతం తెగనమ్మాల్సి వచ్చేది. మెడలో తాళిబొట్టు సైతం తాకట్టుపెట్టి విడిపించుకోలేక సగం ధరకే వదులుకున్న వారు ఎందరో.. చేసిన అప్పులు తీరక, వడ్డీలకు వడ్డీలు కట్టలేక చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి.

వైఎస్సార్‌సీపీ పాలనలో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూపొందించిన ఆరోగ్యశ్రీకి ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారు. ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. జబ్బుచేస్తే ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేకుండా పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు. కరోనా రక్కసి భయపెట్టినా పేదల వెన్నంటే ఉంటూ ప్రాణాలు నిలబెట్టారు. గతంలో కన్నా ఎక్కువ జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చి ఆరోగ్య భరోసా కల్పించారు. ఇప్పుడు కొత్తగా గుండె మార్పిడి శస్త్రచికిత్సనూ ఆరోగ్యశ్రీలో చేర్చి పేదల మన్ననలు అందుకుంటున్నారు.

ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల వివరాలు

ఆరోగ్యశ్రీ కార్డులు మొత్తం	- 9 లక్షలు (సుమారు)
ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ఆస్పత్రులు	- 210

ఆరోగ్య ఆసరా, భృతి వివరాలు

సంవత్సరం	లబ్ధిదారుల వివరాలు	ఖర్చు రూ.కోట్లలో
2019-20	10,485	6.31
2020-21	29,182	15.67
2021-22	52,190	24.28
2022-23 జనవరి వరకు	45,249	77.00
మొత్తం	1,37,106	123.26

ఆరోగ్యశ్రీ ద్వారా పునర్జన్మ



అత్యంత ఖరీదైన గుండె ఆపరేషన్లను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే చేస్తున్నాం. మొన్న శుక్రవారం జరిగిన తొలి గుండె మార్పిడి చికిత్స ఓ బాలుడికి పునర్జన్మను ప్రసాదించింది. కేవలం ఆపరేషన్‌కే రూ.10 లక్షలు ఖర్చవుతుంది. విలువ కట్టలేని గుండెను దాతల నుంచి ప్రభుత్వం ఇప్పించింది. ఆ గుండెను సమయానికి తిరుపతికి చేర్చి ఓ చిన్నారికి ఊపిరి పోసింది. 80 శాతం ఇక్కడ జరిగే శస్త్రచికిత్సలు అన్నీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే చేస్తున్నాం. తిరుపతిలోని టీటీడీ శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో రాష్ట్రంలోని తెల్లకార్డు లబ్ధిదారుల పిల్లలకు పూర్తి ఉచితంగానే గుండె ఆపరేషన్లు చేస్తున్నాం. ఆస్పత్రి స్థాపించిన 16 నెలల కాలంలోనే వెయ్యికి పైగా గుండె సంబంధిత ఆపరేషన్లను పూర్తిచేశాం. పేద పిల్లల గుండెకు శ్రీవారి అభయం లభించింది.

– డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్, శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయం తిరుపతి

సంస్కారం లేని చంద్రబాబు, అయ్యన్న

పెనుమూరు(కార్వేటినగరం): సభ్యత, సంస్కారం లేని వ్యక్తులు చంద్రబాబు, అయ్యన్న పాత్రుడు అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి విమర్శించారు. శనివారం పెనుమూరు మండలంలోని మోపిరెడ్డిపల్లిలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలపై చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు తప్పుడు ప్రచారాలు చేస్తూ సంస్కారాన్ని, సభ్యతను మరిచిపోతున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల సొమ్ము దోచుకునే అయ్యన్నకు రాజకీయం ఎందుకని ప్రశ్నించారు. భూకబ్జాలు చేసి, కులాల మధ్య చిచ్చులు పెట్టడమే అయ్యన్నపాత్రుడి లక్ష్యమని విమర్శించారు. టీడీపీ హయాంలో ఒక ఇల్లు కట్టించారా.. ఆరోగ్యశ్రీ పెట్టించారా.. అని నిలదీశారు. నేడు జగనన్న సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తున్నాయని అన్నారు. అయ్యన్న, వాళ్ల నాయకుడు చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, ఎల్లో మీడియా అంతా కలసివచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరన్నారు.



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

జనం గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి చప్పుడు వినిపిస్తోందన్నారు. 75 ఏళ్ల కాలంలో ఇలాంటి పాలన ఎన్నడూ, ఏ రాష్ట్రంలోనూ చూడలేదన్నారు. ఇలాంటి ఆదర్శ మూర్తిని చూసి ఓర్వలేక అవాకులు, చవాకులు పేలడం టీడీపీ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే నాలుక కోస్తామన్నారు. వారికంటే తాము ఎక్కువగా మాట్లాడగలమని అయితే తమకు జగనన్న నేర్పిన క్రమశిక్షణ, సంస్కారం అడ్డువస్తోందన్నారు.

అర్హతే ప్రామాణికం.. సంక్షేమమే లక్ష్యం

- మంత్రి ఆర్కే రోజా
- రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 850 సిమెంట్ బస్తాల పంపిణీ

నగరి : కులమతాలకు అతీతంగా, పార్టీల ప్రమేయమే లేకుండా అర్హతే ప్రామాణికంగా.. సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మంత్రి ఆర్కే రోజా కొనియాడారు. శనివారం మండలంలోని బీరకుప్పం గ్రామంలో వర్షాలకు ఉరుస్తున్న ఇళ్లను బాగుచేసుకునేందుకు రోజా చారిటబుల్ ట్రస్ట్ నుంచి 27 కుటుంబాలకు సుమారు రూ.3.5 లక్షల విలువచేసే 850 సిమెంట్ బస్తాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు లాగా కుంటి సాకులు చెప్పి తప్పించుకోకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.



సిమెంటు బస్తాలు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

నియోజకవర్గంలో 30, 40 ఏళ్లుగా జరగని అభివృద్ధి పనులు నేడు ఊపందుకున్నాయని చెప్పారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. టీడీపీ, జనసేన నాయకులు కొందరు ఊరూరా వెళ్లి జగన్ ఏం చేశాడు.. రోజా ఏం చేశారు.. అని అడుగుతున్నారని, ఏ ఊరికి వెళ్లినా వారికి అక్కడే అత్యాధునికంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, ఆర్బీకేలు, వెల్ సెంటర్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తుంటాయన్నారు. అలా అడిగే వారికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రసవత్తరంగా సౌత్ ఇండియా వాలీబాల్ టోర్నీ



పోటీల్లో తలపడుతున్న కర్ణాటక-మద్రాస్ వర్సిటీ జట్లు

బంగారుపాళెం: మండల కేంద్రం లోని జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో సౌత్ ఇండియా వాలీబాల్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్‌లో పోటీలు రెండో రోజు శనివారం రసవత్తరంగా సాగాయి. చెన్నై బ్లిట్జ్ ఆధ్వర్యంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి వచ్చిన 8 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. పురుషుల విభాగంలో శనివారం కర్ణాటక-మద్రాస్ వర్సిటీ, తమిళనాడు పోలీస్-ఎస్ఆర్ఎం జట్లు, మహిళల విభాగంలో పీకేఆర్ ఈరోడ్- ఎస్ఆర్ఎం చెన్నై, భారతీయార్ అత్తూర్-కేరళ పోలీస్ జట్ల మధ్య పోటీలు సాగాయి.

పోటీ..పట్టాలి లాఠీ!

- నేడు పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు
- ఉమ్మడి జిల్లాలో 43 వేల మందికి పైగా దరఖాస్తు
- 90 కేంద్రాల్లో పరీక్షలు..
- 600 మంది సిబ్బంది, భారీ బందోబస్తు
- ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే.. తదుపరి పరీక్షలకు అనుమతి
- నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు నో ఎంట్రీ



చిత్తూరు అర్బన్: పోలీసు కానిస్టేబుల్ పోస్టుల ప్రిలిమ్స్ పరీక్షలు మరికొన్ని గంటల్లో జరగనున్నాయి. గతేడాది నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.తొలుత కానిస్టేబుల్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం ఉదయం ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 980 (కానిస్టేబుల్, ఐఆర్ బెటాలియన్) పోస్టులకు 43,784 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు పరీక్షలు రాయడానికి 90 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసిన పోలీసు అధికారులు.. ఇక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల్లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాల్సి ఉంటుంది. 10 గంటల తర్వాత నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించరు. హాల్ టిక్కెట్‌తో పాటు బ్లూ, బ్లాక్ పెన్ను, ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును మాత్రమే అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే క్రిమినల్ కేసు నమోదుచేయడంతో పాటు జీవితంలో ఎప్పుడూ పోలీసు ఉద్యోగానికి దరఖాస్తు చేయకుండా చర్యలు తీసుకుంటారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలో పరీక్షల విధులకు దాదాపు 600 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు.

అర్హత మార్కులు ఇలా..

కానిస్టేబుల్ పోస్టులకు మొత్తం నాలుగు దశల్లో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. ఆదివారం జరిగే ప్రిలిమ్స్ పరీక్షల్లో 200 మార్కులకు, 200 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ రూపంలో ప్రశ్నపత్రం ఉంటుంది. మొత్తం మూడు గంటల సమయం ఉంటుంది. ఇందులో ఓసీలకు 80 మార్కులు, బీసీలకు 70 మార్కులు, ఎస్టీ-ఎస్సీలకు 60 మార్కులు వస్తేనే రెండో దశ పరీక్షలకు అర్హత సాధిస్తారు. రెండో దశలో ఫిజికల్ మెజర్‌మెంట్, మూడో దశలో ఫిజికల్ ఎఫిషియన్సీ, నాలుగో దశలో తుది రాత పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రిలిమ్స్ పరీక్షలు ఇలా...

	చిత్తూరు జిల్లా	తిరుపతి జిల్లా
ఖాళీలు	: 870	110
దరఖాస్తులు	: 12,196	31,588
పరీక్ష కేంద్రాలు	: 33	57

పరీక్ష సమయం : ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

ఆల్ ది బెస్ట్



పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ధైర్యంగా రండి. ప్రశాంతంగా పరీక్షలు రాయండి. ఇతర విషయాలపై ఆలోచించకండి. టైమ్ మేనేజ్‌మెంట్ చూసుకోండి. పరీక్ష కేంద్రాల సమీపంలో ఇతరులు ఎవ్వరూ గుమికూడి ఉండొద్దు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. హాల్ టిక్కెట్లు, పెన్ను తప్ప మరేమీ సెంటర్ లోకి తీసుకురావొద్దు. అందరికీ ఆల్‌ది బెస్ట్.

– వై.రిషాంత్‌రెడ్డి, ఎస్పీ, చిత్తూరు

అవగాహన లోపంతోనే రోడ్డు ప్రమాదాలు

- రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి
- మొదటి స్థానంలో ద్విచక్ర వాహన ప్రమాదాలు
- రహదారి భద్రతా వారోత్సవాల్లో జిల్లా రవాణా కమిషనర్ బసిరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి

గంగవరం: 'బైక్‌పై విన్యాసాలు.. ర్యాష్ డ్రైవింగ్.. రోడ్లపై బైక్ స్టంట్స్.. ఇవన్నీ ఆ క్షణానికే సరదాలు.. మరు నిమిషానికి మరణాలు.. డ్రైవింగ్ నిబంధనలు ఎవరు పాటించకపోయినా ప్రాణాలకే ప్రమాదం.. యువత, విద్యార్థి లోకం మేలుకోవాలి' జిల్లా రవాణా కమిషనర్ బసిరెడ్డి ఉద్బోధించారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. బసిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతంలో ద్విచక్ర వాహనదారులే మృత్యువాత పడుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత ఏడాది జరిగిన ప్రమాదాల్లో 366మంది చనిపోగా ఇందులో ద్విచక్ర వాహనదారులు 107మంది ఉన్నట్టు పేర్కొన్నారు. రెండవ స్థానంలో కార్లు, మూడవ స్థానంలో లారీలు ఉన్నట్టు తెలిపారు.

14 శాతం పెరిగిన ప్రమాదాలు..

గత 2021 ఏడాదితో పోల్చితే 2022లో ప్రమాదాల శాతం 14 శాతానికి పెరిగిందని డీటీసీ తెలిపారు. అవగాహన లోపమే ప్రమాదాలకు కారణమన్నారు. ప్రమాదాలు జరిగే రహదారుల్లో మొదటి స్థానంలో మదనపల్లె- కుప్పం, 2వ స్థానంలో బెంగుళూరు- చెన్నై, 3వ స్థానంలో చిత్తూరు-కడప రహదారులు ఉన్నట్టు తెలిపారు. ఈ రహదారుల్లో సేఫ్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీర్లకు సూచించామని పేర్కొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

18 ఏళ్లు నిండి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని డీటీసీ తెలిపారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యంతాగి వాహనం నడపకూడదని తెలిపారు. కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుండా జరిగిన ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబం అతలాకుతలం అవుతుందని వివరించారు. అనంతరం ప్రమాదాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పలమనేరు ఎంవీఐ మధుసూదన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు ఆర్‌వీ మధుసూదన్, మురళి, పలమనేరు చెక్‌పోస్టు ఇన్‌స్పెక్టర్ ఆంజనేయప్రసాద్, ఏఎంవీఐ దీపిక, రోడ్ సేఫ్టీ ఎస్ఐ శ్రీనివాసులు, కళాశాల కరెస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

భారతి సిమెంట్‌తో నాణ్యమైన నిర్మాణాలు



కార్మికులకు బహుమతులు అందజేస్తున్న డిస్ట్రిబ్యూటర్ వంశీ తదితరులు

చిత్తూరు అర్బన్: భారతి సిమెంటును ఉపయోగించడం ద్వారా నిర్మాణాల్లో నాణ్యత, ప్రమాణాలు పెరుగుతాయని ఆ సంస్థ డిస్ట్రిబ్యూటర్ వంశీ అన్నారు. శనివారం చిత్తూరు నగరంలోని హైరోడ్డులో ఉన్న శ్రీబాలాజీ స్టీల్స్ దుకాణంలో వినియోగదారులు, భవన నిర్మాణ రంగ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ స్టీల్స్ దుకాణం భారతి సిమెంట్స్ విక్రయాల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ప్రజల నమ్మకం ద్వారానే ఇది సాధ్యమయ్యిందన్నారు. దుకాణ యజమాని రాజారత్నం నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వినియోగదారులకు, కార్మికులకు బహుమతులు అందచేశారు. భారతి సిమెంట్స్ డీలర్ ఆర్ఎస్.హరిప్రసాద్‌రెడ్డి, సేల్స్ మేనేజరు ఎం.బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు లేదు

చిత్తూరు కార్పొరేషన్: గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులపై భారం మోపే విధంగా డిస్కంలు ఎలాంటి టారిఫ్‌లు ప్రతిపాదించలేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి తెలిపారు. ఏటా ఏప్రిల్‌లో విద్యుతు చార్జీల పెంపు ప్రతిపాదనలపై ముందుస్తుగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు. అందులో భాగంగా మూడు రోజులుగా జిల్లాలోని అన్ని ఈఈ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. జస్టిస్ నాగార్జునరెడ్డి విజయవాడ నుంచి వీడియో జిల్లా అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయం నుంచి కాన్ఫరెన్స్‌లో రూరల్ ఈఈ హరి, అర్బన్ ఇన్‌చార్జి ఈఈ పద్మనాభపిళ్లై, డీఈ శేషాద్రి, ఏఈ కేశవచంద్ర తదితరులు పాల్గొన్నారు. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కొన్ని పరిశ్రమలకు కనీస చార్జీల పెంపు అంశాల్లో మార్పులు చేయాలని డిస్కంలు కోరినట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ బకాయిలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవామని తెలిపారు. ప్రజలకు విద్యుతు చార్జీల పెంపు లేకుండా భారీ ఉరట కలిగించినట్లు వివరించారు. గృహ, వ్యవసాయ విద్యుతు వినియోగదారులపై భారం మోపే విధంగా ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టం చేశారు.